కందెన

KANDENA
MONTHLY
Editor - Publisher : Dr. CHEVVA VENKATA REDDY

20-10-2018

To,

Smt. I. Sandhya

Madam,

Sub : Kandena - Intimation of acceptanced of your article - Regarding.

We are immensely pleased to inform you that your research article 'Srinatha Kanakabhishek-am' is accepted for publication in the November 2018 issue.

On publication of the same, ae printed copy will reach you soon, as well as an e-copy for your reference.

Hope, this publication boosts your spirit to write more research based art icles in future.

Thanking you,

Dr. Chevva Venkat Reddy
Editor-Publisher

* This being electronically generated letter, does not require signature

H. No. 1-7-138/5, Reesalagadda, Zamisthanpur, Hyderabad - 500 020
Ph: 98486 45986 email : editor.kandena@gmail.com, Chevvavr@gmail.com

Scanned with CamScanner

NATIONAL INSTITUTE OF SCIENCE COMMUNICATION
AND INFORMATION RESOURCES
(Council of Scientific and Industrial Research)
14, Satsang Vihar Marg, New Delhi 110 067

निस्केयर
NISCAIR

ISSN INTERNATIONAL STANDARD SERIAL NUMBER INDIA

S. B. Burde,
Head, National Science Library, ISSN
Phone: 91-11-26863759
E-Mail: issn.india@niscair.res.in

**No. NSL/ISSN/INF/2017/557** **Dated: November 27, 2017**

Kandena,
1-7-138/5, Risalagadda, Zamistanpur,
Hyderabad – 50002 (Telangana)

Dear Sir/Madam,
महोदय/महोदया,

We are happy to inform you that the following serial(s) published by you has/have been registered and assigned ISSN(s) [Print].

हमें आपको यह सूचित करते हुए प्रसन्नता हो रही है कि निम्नलिखित प्रकाशन पंजीकृत कर लिए गये है एवं **ऑनलाइन** आई.एस.एस.एन. आबंटित कर दिये गये हैं।

ISSN 2457-046X Kandena

It is mandatory that the ISSN must be printed on every issue preferably at the right-hand top corner of the cover page.
प्रकाशन की प्रत्येक प्रति के कवर पेज के दाहिनें ओर के ऊपरी सिरे पर आई.एस.एस.एन. छपा होना अनिवार्य है।

We will be responsible for monitoring the use of ISSN(s) assigned to Indian Serials and for supplying up-to-date data of the same to the International Centre for ISSN, Paris. For this purpose, we request you to send us the forthcoming issue of your serial on complimentary basis.

भारतीय राष्ट्रीय केंद्र की जिम्मेदारी होगी कि वह भारतीय पत्रिकाओं को आबंटित आई.एस.एस.एन. की जांच करेगा एवं उद्यतन डाटा की जानकारी इंटरनेशनल सेंटर फॉर आई.एस.एस.एन. पेरिस को भेजेंगे। अतः आपसे अनुरोध है कि इस कार्य हेतु प्रकाशन की एक प्रति आई.एस.एस.एन. प्रिंट करके सम्मानार्थ भेंट हमें भेजें।

Kindly note that assigning the ISSN does not amount to approving the journal or its contents by National Science Library/CSIR-NISCAIR. In future, the names and/or logos of NISCAIR, CSIR should not be mentioned on the journal or the journal website.
कृपया ध्यान दें कि आवंटित किया जा रहा आई.एस.एस.एन. राष्ट्रीय विज्ञान पुस्तकालय/सी.एस.आई.आर.-निस्केयर द्वारा किसी भी जर्नल/पत्रिका या इसकी विषय- वस्तु को अनुमोदित करने का द्योतक नहीं है। भविष्य में पत्रिका या पत्रिका की वेबसाइट पर निस्केयर या सी.एस.आई.आर. का नाम अथवा प्रतीक चिन्ह नहीं दर्शाया जाये।

We solicit your cooperation in this regard.
आपके सहयोग के लिए हम आभारी रहेंगें।

Yours sincerely,

For Head
ISSN National Centre of India

Scanned with CamScanner

# శ్రీనాథ కనకాభిషేకం

వి. సంధ్య

ఆంధ్ర సాహితీ చరిత్రలో ఒక అపూర్వమైన సన్నివేశం శ్రీనాథుని కనకాభిషేక సత్కారం. ఇటువంటి గొప్ప సత్కారాన్ని పొందిన తొలి తెలుగు కవి శ్రీనాథుడే. కనకాభిషేక సత్కార క్రమాన్ని గూర్చి రాజ్యలక్ష్మీ పీఠికాతంత్రంలో ఇలా ఉందని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చెప్పారు. 'రాజు విద్వద్గోష్ఠిలో అసమాన వైదుష్యము చూపిన వారికి కనకాభిషేక సత్కారము గావింప వలయుననియు. కనకాభిషేకమనగా సభామధ్యమున ఆ మహాకవిని లేదా విద్వాంసుని ఒక ఉన్నతాసనముపై కూర్చుండబెట్టి వారి శిరముపై జలమును గుమ్మరించినట్లు బంగారు నాణెములతో అభిషేకించవలయుననియు, అట్లు కుమ్మరించిన నాణెములను దర్శించవచ్చిన విద్వాంసులకు పంచి పెట్టవలయుననియు అందు కలదు!

శ్రీనాథుడీ కనకాభిషేక సత్కారాన్ని పొందాడనడానికి వారి ఈ పద్యమే సాక్ష్యం.

సీ॥ దీనారటంకాల తీర్థమాడించితి
దక్షిణాధీ శుముత్యాల శాల
పగులగొట్టించి తుద్భట వివాదప్రౌఢి
గౌడడిండిమ భట్టు కంచుఢక్క
చంద్ర భూషక్రియాశక్తి రాయలయొద్ద
పాదుకొల్పితి సార్వభౌమ బిరుదు
పలుకుతోడైతాంధ్ర భాషా మహాకావ్య
నైషధ గ్రంథ సందర్భమునకు
గీ॥ ఎటుల మెప్పించెదోనన్ను ఇంక మీద
రావు సింగ మహీపాలు ధీవిశాలు
నిండు కొలువున నెలకొని యుండినీవు
సకల సద్గుణ నికురంబ! శారదాంబ!

ఇంకా శ్రీనాథుని బావమరిదియైన దగ్గుపల్లి దుగ్గన తన నాసికేతోపాఖ్యానంలో

"కవి సార్వభౌముడై కరాట విభుచేత
కనక రత్నాభిషేకములుగనిన
శ్రీనాథ సుకవి కూరిమిసేయు మఱదివి"

– అని చెప్పుకొన్న పద్యం కూడా శ్రీనాథుడు కనకాభిషేక సన్మానితుడని తెలియజేస్తోంది.

తరతరాలూ గుర్తుండిపోయే అపూర్వమైన కనకాభిషేక సత్కారం వేటూరి, ఆరుద్రగారు కొర్లపాటి శ్రీరామమూర్తి మొదలైన పెదలు శ్రీనాథునికి క్రీ.శ.1430 నుండి 1435 మధ్యకాలంలో రెండవ ప్రౌఢ దేవరాయల ఆస్థానంలో జరిగిందని అభిప్రాయపడ్డారు. ఈ రెండవ ప్రౌఢ దేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని క్రీ.శ.1423 నుండి 1447 వరకు దిగ్విజయంగా పరిపాలించాడు. కొండవీటిరెడ్డి రాజులకు విద్యాధికారిగా ఉన్న శ్రీనాథుడు విజయనగరానికెందుకెళ్ళాడని ప్రశ్నించుకుంటే మనకు వచ్చే సమాధానమిది.

కొండవీటిరెడ్డి రాజ్యం పతనమైన తరువాత కొంత రెడ్డిరాజ్యం రాజమహేంద్రవరంలో రాజిల్లుతూ ఉండేది. కొండవీటి వారికీ, రాజమహేంద్రవరం వారికీ వైరం. అందుకే శ్రీనాథుడు ముందు రాజమహేంద్రవరం వెళ్ళలేదు. (తరువాత కొంత కాలానికి వెళ్ళాడనుకోండి అది వేరే సంగతి). కొండవీటి రాజ్య పతనానంతరం దేశ సంచారం చేస్తూ శ్రీనాథుడు వినుకొండ వల్లభరాయుణ్ణి కలుసుకున్నాడు. వల్లభరాయుడికి శ్రీనాథుడంటే వల్లమాలిన అభిమానమూ, గురుత్వమూ కొంతకాలం శ్రీనాథుడు వల్లభరాయుడి ఆతిథ్యంలో గడిపాడు. ఆ సమయంలోనే శ్రీనాథుడు అతడి చేత క్రీడాభిరామాన్ని వ్రాయించాడో లేక తానే వ్రాశాడో ఇతమిద్ధంగా తెలియటం లేదు గానీ, వినుకొండ వల్లభరాయుడివల్ల విజయ నగరానికి శ్రీనాథుడు పయనమయ్యాడు.

అప్పటికే విజయనగర సామ్రాజ్యం కవి పండిత పోషణకు పేరెన్నికగన్నది. వినుకొండ వల్లభరాయుడు విజయనగరంలో మహా పలుకుబడిగల వాడు. కారణం, వినుకొండ వల్లభరాయుడి తాత తండ్రులు మంత్రులుగా, దండనాథులుగా విజయనగరం కొలువులో ఉన్నవాళ్ళే. వల్లభరాయుడి తండ్రి తిప్పన్న మంత్రి. ఇతడు విజయనగరంలో రాయలవారి రత్నభాండాగారానికి అధికారి. అంటే ఖజానా అధికారి వంటి పదవి. ఇలాటి స్నేహితుడు దొరకటంవల్ల శ్రీనాథుడు విజయనగర ప్రయాణానికి ఉత్సాహపడ్డాడు. తన కవితాశక్తికి అక్కడ సముచితమైన సత్కారం జరుగుతుందని ఆశించాడు. వెంటనే శ్రీనాథుడు విద్యానగరమైన విజయ నగరానికి వెళ్ళాడు. అక్కడ ప్రౌఢ దేవరాయల ఆస్థానంలో ముమ్మయ్య అనే కవిని కలుసుకున్నాడు. బహుశా వల్లభరాయుడే వీరిరువురికీ పరిచయం కల్పించాడు కాబోలు. ముమ్మయ్య, శ్రీనాథుడూ ఇరువురూ కవిత్వాలను కలబోసుకున్నారు. శ్రీనాథుడతనితో తన కవితాశక్తినిలా తెలియజేశాడు.

సీ॥ పంపావిరూపాక్ష బహు జటాజూటికా
రగ్వధ ప్రసవ సౌరభ్యములకు
తుంగభద్రా సముత్తుంగ వీచీఘటా
గంభీర ఘుమ ఘుమారంభములకు
కళసాపుర ప్రాంత కదళీవనాంతర
ద్రాక్షాలతా ఫలస్తబకములకు
కర్ణాటకామినీ కర్ణహాలుకరత్న
తాటంక యుగ ధాళ ధళ్యములకు
గీ॥ నిర్నిబంధ నిబంధమై నెనయు కవిత
తెలుగునను సంస్కృతంబున పలుకనేర్తు
ప్రౌఢ దేవేంద్ర రాయ భూపాల వరుని



Scanned with CamScanner

సమ్ముఖంబున దయ చూడుముమ్మ సుకవి॥

ప్రౌఢ దేవరాయల ఆస్థానంలో ముమ్మకవితోపాటు 'కవిసార్వభౌమ' బిరుదాన్ని ధరించిన అరుణగిరినాథుడనే పేరుగల మహా పండితుడైన డిండిముడు కూడా ఉండేవాడు. ఈ డిండిముని పూర్వులు కూడా అసమాన ప్రతిభావంతులే. వీరందరినీ 'డిండిముడు' అనే బిరుదనామంతో పిలిచేవారు. డిండిమము (కంచు ఢక్క) కలిగిన వారు కావటంవల్ల వీరు డిండిములయ్యారు. ఈ అరుణగిరినాథ డిండిముని పితామహుడు గొప్ప పండితుడు. తండ్రి అష్టభాషా కవితా సామ్రాజ్య పట్టాభిషిక్తుడు. ఇతని మాతామహుడు (తల్లి తండ్రి) శైవ వేదాంత పారంగతుడు. విజయ డిండిమముగలవాడు. ఈ మాతామహుని నుండే అరుణ గిరినాథుడు 'డిండిమ' బిరుదును సొంతం చేసుకున్నాడు. 'బిరుద డిండిమ వాద్య సంతాడిత వినుత కవిమండలుడు. డిండిమ కవి సార్వభౌముడు' అన్నది ఇతని బిరుదు. వాద కుశలతయు పాండిత్య దర్పముగల డిండిమునితో శ్రీనాథునికి విజయ నగర సభాప్రవేశానికి ముందే ముమ్మకవి సమక్షంలోనో లేక మరెక్కడో వివాదం తటస్థించినట్లుంది. దానికి సాక్ష్యమీ పద్యం.

చ॥ తరువున గాండివంబిడడె ధర్మజునానకిరీటు, ఏనువా
క్పరసిజనేత్ర యానతి విచారము చొప్పున గర్వహీనతన్
మరలి తెనుంగు భూమి కసమానగతిన్ కొనిపోవువాడనై
బిరుదులు నారివాగుకడ బెట్టితి సత్కవిసార్వభౌముడన్॥

ఇలా నేనూ కవి సార్వభౌముణ్ణే అని శ్రీనాథుడు ప్రకటించుకోవడం డిండిమునకు దుస్సహమైంది. కోప కారణమైంది కూడా. చాలా కాలం శ్రీనాథునకు సభా ప్రవేశం కలుగకుండా అడ్డుపడినట్లున్నాడు డిండిముడు ఈ కారణంతోనే. కొంతకాలం విజయనగరంలోనే కాలం వెళ్ళబుచ్చుతూ శ్రీనాథుడు ఇలా భావించాడు.

కంటికి నిద్రవచ్చునె? సుఖంబగునేరతికేళి? జిహ్వకున్
వంటకమించునే? యితర వైభముల్ పదివేలు మానసం
బంటునె? మానుషంబుగల యట్టి మనుష్యునకెట్టి వానికిన్
కంటకుడైన శాత్రవుడొకండు తనంతటి వాడు కల్గినన్?
(శ్రీనాథుని కాశీఖండంలోనిదీ పద్యం)

అని డిండిముణ్ణి ఓడించడానికి శ్రీనాథుడు తహతహలాడాడు.

శా॥ కుల్లాయుంచితి, కోకచుట్టితి మహాకూర్పాసమున్ దొడితిన్
వెల్లుల్లిన్ తిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా
చల్లా యంబలి ద్రావితిన్ రుచులు దోసంబంచు బోనాడితిన్
తల్లీ! కన్నడ రాజ్యలక్ష్మి! దయలేదా? నేను శ్రీనాథుడన్.

అంటూ తాను కర్ణాటక సాంప్రదాయబద్ధమైన వేషం ధరించాననీ, ఇష్టంకాని తిండినీ తిన్నాననీ తన్ను దయజూడమని కన్నడ రాజ్యలక్ష్మిని వేడుకున్నాడు శ్రీనాథుడు. ప్రౌఢ దేవరాయల దర్శనం లభించలేదు కానీ, శ్రీనాథుని గురించి అతడో 'కయ్యాలమారి' అని ప్రౌఢ దేవరాయల సముఖంలో ఎవరో అనటం శ్రీనాథుని దృష్టికి వచ్చింది. అందుకు ప్రతిగా

సీ॥ డంబు సూపి ధరాతలంబుపై దిరుగాడు
కవి మీదగాని నా కవచమేయు
దుష్ప్రయోగంబుల దొరకొని చెప్పెడు
కవి శిరస్సున గాని కాలు చాప
సంగీత సాహిత్య సరస విద్యలనేర్చు
కవుల తొమ్ములుగాని కాల్చి విడువ
చదివి చెప్పగనేర్చి సభయందు విలసిల్లు
కవినోరుగాని వ్రక్కలుగదన్న
దంటకవులకు బలువైన యింటి మగడ
కవుల వాదంబు వినవేడ్క గలెనేని
నన్ను బిలిపింపు మాస్థాన సన్నిధికిని
లక్షణోపేంద్ర! ప్రౌఢ రాయక్షితీంద్ర!

– అంటూ శ్రీనాథుడు అర్థించాడు. విద్యావిషయ సరసుడైన ప్రౌఢ దేవరాయలు సభ ఏర్పాటుచేశాడు. శ్రీనాథునికీ, డిండిమునికీ మధ్య జరిగే విద్యావివాద వినోదానికై సకల ఏర్పాట్లు జరిగాయి. ఈ విద్యావివాదానికి న్యాయ నిర్ణేతగా చంద్ర భూషణ క్రియాశక్తిరాయల్ని నియమించాడు. చంద్రభూష క్రియాశక్తి రాయలు, ప్రౌఢ దేవరాయలకు కులగురువు. శ్రీనాథునికీ డిండిమునకూ విద్యావివాదం హోరాహోరీగా, ఉద్భటంగా జరిగింది. రాధా మాధవకవి పద్యాన్నిబట్టి చూస్తే ఈ విద్యావివాదం కవిత్వ విషయంలోనే జరిగిందని ఊహించవచ్చు. ప్రౌఢ దేవరాయలు ఈ సందర్భంలో బాలను, యువతిని, ప్రౌఢను, లోలను గూర్చి నాలుగు పద్యములు చెప్పుమని కోరగా శ్రీనాథుడు చెప్పెనట!

ప్రౌఢ దేవరాయలూ సంతృప్తి చెందాడు. న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన చంద్రభూష క్రియాశక్తి రాయలు విజయం శ్రీనాథుడిదేనిన నిర్ద్వంద్వంగా ప్రకటించాడు. అంత పటాటోపంగా మ్రోగించుకుంటూ తిరిగే డిండిముని కంచు ఢక్కను నిండు పేరోలగంలో శ్రీనాథుడు పగులగొట్టించాడు. కవిసార్వభౌమ బిరుదమూ శ్రీనాథునకివ్వబడింది. ఆ సందర్భంలో ఇతర నృపులను పొగిడిన దోషం పోవడానికి కనక స్నానం చేయించమని శ్రీనాథుడీ విధంగా కోరాడు.

చ॥ జననాథోత్తమ! దేవరాయనృపతీ! చక్రేశ! శ్రీ వత్సలాం
ఛన సంకాశ! మహాప్రభావ! హరి! రక్షాదక్ష! నాటోటికిన్
కునృపస్తోత్ర సముద్భవంబయిన వాగ్దోషంబు శాంతంబుగా
కనక స్నానము జేసిగాక పొగడంగా శక్యమే దేవరన్॥

అంతా ప్రౌఢదేవరాయలు తన ముత్యాలశాలలో కవిపండిత మధ్యంలో అత్యంత వైభవోపేతంగా శ్రీనాథునికి దీనారటంకాలతో కనకాభిషేకం చేశాడు.

కనకాభిషేకం తరువాత కొన్నాళ్ళు శ్రీనాథుడు 'కిరాట దేశంలో ఉండి అక్కడి రాజునూ, విద్వాంసులనూ ఆనందింపజేసి ఉంటాడు. అందుకే 'కర్ణాట దేశ కటక పద్మవహేళి శ్రీనాథ భట్టమే అని తనను తాను చెప్పుకున్నాడు. అలా కర్ణాట రాజ సభా కమలాలను వికసింప జేసే సూర్యుడిలాగా వెలిగిపోయాడు శ్రీనాథుడు. కర్ణాట దేశంలో శ్రీనాథుడు పొందిన ఈ అసమాన కనకాభిషేక గౌరవం అజరామరం. అనన్య సామాన్యం.



Scanned with CamScanner